ప్రజాశక్తి

శనివారం 27 సెప్టెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నేడు మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌పై

ప్రజాభిప్రాయ సేకరణ

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండానే ముందుకు..

చట్టాలు, న్యాయస్థానాల తీర్పుల ఉల్లంఘన

వార్త మెయిన్‌లో..

విద్యార్థుల సమస్యలపై..

దద్దరిల్లిన ఎయు

ఎయు విసి కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థులు

- విసి, రిజిస్ట్రార్ ఛాంబర్ల ముట్టడి
- దిగొచ్చిన ప్రభుత్వ యంత్రాంగం
- త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు హామీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

విద్యార్థుల సమస్యలపై ఆంధ్రా యూనివర్సిటీ దద్దరిల్లింది. వేలాది మంది విద్యార్థులు శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో కదంతొక్కారు. ఎడ్ సెట్ 2024లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించి ఎయులో బిఇడి కోర్సు అభ్యసిస్తున్న మణికంఠ వర్సిటీ నిర్లక్ష్యం వల్లే గురువారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందాడంటూ మొదలైన విద్యార్థుల ఉద్యమం శుక్రవారం తీవ్రరూపం దాల్చింది. సమస్యలు పరిష్కరించలేని విసి రాజశేఖర్ తక్షణం రాజీనామా చేయాలని పెద్దపెట్టున విద్యార్థిలోకం నినదించింది. విసి, రిజిస్ట్రార్ల ఛాంబర్లను ముట్టడించిన విద్యార్థులు తమ డిమాండ్లను నెరవేర్చే వరకూ కదిలేది లేదని భీష్మించారు. వారి పోరాటాన్ని పోలీసులు అణచాలని చూసినా వేలాది మంది విద్యార్థులు ఐక్య పోరుకు సిద్ధమవడంతో కుదరలేదు. సమస్య రానురానూ తీవ్రమవుతుండటంతో తుదకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసిఒ ప్రవీణ ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఎయుకు చేరుకుని విద్యార్థులతో చర్చలు జరిపింది. 10 డిమాండ్లను విద్యార్థి సంఘాల నాయకులు ఆ బృందం ముందు ఉంచారు.

విద్యార్థుల డిమాండ్లు ఇవీ..

మణికంఠ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి. యూనివర్సిటీ డిస్పెన్సరీని మినీ హాస్పిటల్‌గా మార్చి 24 గంటలూ డాక్టర్స్ అందుబాటులో ఉండాలి. ఎమ్‌డి ఫిజీషియన్, గైనకాలజిస్ట్ వంటి నిపుణులైన డాక్టర్లను నియమించాలి. అన్ని మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, ఎక్స్‌రే స్కానర్, మోడరన్ అంబులెన్స్, మోడ్రన్ ల్యాబ్ ఎక్యుప్మెంట్ ఏర్పాటు చేయాలి. అంబులెన్స్‌లో కచ్చితంగా ఒక నర్స్, టెక్నీషియన్ ఉండాలి. బీచ్ రోడ్‌లోని మహారాణిపేట మహిళా హాస్టల్‌లో 24 గంటలూ స్టాఫ్ నర్స్, అంబులెన్స్, మందులు అందుబాటులో ఉండాలి. యూనివర్సిటీలో ప్రతినెలా విద్యార్థులకు మెడికల్ క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలి. దానికి ప్రత్యేక సెల్ ఉండాలి. అన్ని హాస్టల్ డిపార్ట్మెంట్లలోనూ ఫస్ట్ ఎయిడ్ కిట్లు, శానిటరీ నాప్కిన్ పాడ్స్ ఉంచాలి.

ముగ్గురితో కమిటీ

విద్యార్థుల సమస్యలను పరిష్కరిం చేందుకు జిల్లా అధికార యంత్రాంగం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. డిఎం అండ్‌హెచ్‌ఒ, కెజిహెచ్ సూపరింటెండెంట్, ఎయు డీన్ ఆఫ్ వెల్ఫేర్‌తో ఈ కమిటీ ఉంటుందని తెలిపింది. సమస్యలపై ఈ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు.

జోరు వాన

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో శుక్రవారం జోరువాన కురిసింది. ఉదయం నుంచి ముసురు వాతావరణం అలుముకుంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

4న జెడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్: ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 4న చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జెడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు జెడ్‌పి సిఇఒ పి.నారాయణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటల నుంచి సమావేశం కొనసాగుతుందని ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, ఎంపిపిలు, అధికారులు హాజరు కావాలని కోరారు.

మాట్లాడుతున్న నరేంద్రరావు

పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిని ప్రైవేటీకరణ చేసే చర్యలను పూర్తిగా విరమించాలని వాటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జాతీయ ప్రధాన కార్యదర్శి టి.నరేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు నాయకత్వంలో ఏడాదిగా నిరసన పోరాటం కొనసాగుతోందన్నారు. ఆసుపత్రి ప్రైవేటుపరమైతే తలెత్తే ఇబ్బందులను వివరించారు. పోర్టు ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్యం భారం కానుందన్నారు. కేబినెట్ ఆమోదం ఉన్నప్పటికీ పోర్టు కార్మికుల బోనస్ ప్రకటనలో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. పోర్టు కార్మికులకు ఈ సంవత్సరం బోనస్ గురించి నేటికీ ప్రకటన వెలువడలేదన్నారు. పోర్టులో నానాటికీ ఉద్యోగ భద్రత కొరవడుతోందన్నారు. కార్మికుల ప్రయోజనాలకు హానికరమైన అనేక నిబంధనలు వస్తున్నాయన్నారు. మీడియా సమావేశంలో సంఘం నాయకులు కె.సత్యనారాయణ, బి.లక్ష్మణరావు, గణేష్ పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి -విశాఖ కలెక్టరేట్ : విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే అందుకు బాధ్యులకు జరిమానాతో పాటు జైలుశిక్ష విధిస్తామని విశాఖపట్నం జిల్లా న్యాయసేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు హెచ్చరించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు ఆదేశాల మేరకు, శుక్రవారం ఆంధ్రా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు, దాని వల్ల కలిగే నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమాన్ని పోలీస్‌శాఖ, కళాశాల యాజమాన్యంతో కలిసి చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉక్కుపై కూటమి మోసం : ఐద్వా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా చూస్తామని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన టిడిపి, జనసేన కూటమి నాయకులు ఇప్పుడు ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఇది వారి వైఫల్యానికి నిదర్శనమని, దుర్మార్గమని ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎన్.మాధవి, వై.సత్యవతి ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకర ణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాలు జెఎసి చేపట్టిన దీక్షలు శుక్రవారం 1642వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో ఐద్వా సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కుపరిశ్రమ రక్షణ కోసం కార్మికులు, యువకులతో పాటు మహిళలు భాగస్వాములవుతున్నారన్నారు. 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారన్నారు. విఆర్ఎస్ పేరుతో పర్మినెంట్ కార్మికులను ఇళ్లకు పంపుతోందన్నారు. స్టీల్ ప్లాంట్‌కి గనులు కేటాయించకుండా, ఇంకా ప్రారంభం కాని మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కి గనులు కేటాయించి కార్పొరేట్లకి దాసోహం అంటోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్స్ ఆర్.వరలక్ష్మి, డి.కొండమ్మ, సిహెచ్.సుమిత్ర, ఎస్.విజయలక్ష్మి, జి.లక్ష్మి, కె.అనురాధ, కె.కుమారి, సుజాత, శారద,భవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పర్యాటక ప్రాంతాల్లో ఉచిత ప్రవేశం

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్న పలు ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో శనివారం ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు ఛైర్మన్ ఎంవి.ప్రణవ్‌గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ తెలిపారు. విఎంఆర్‌డిఎ నిర్వహణలోని విఎంఆర్‌డిఎ పార్క్, కైలాసగిరి, సెంట్రల్ పార్క్, తెలుగు మ్యూజియం, సబ్‌మెరైన్ మ్యూజియం, టియూ142 ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం, సీ-హారియర్ మ్యూజియం, యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్ మ్యూజియంలో ఉచిత ప్రవేశం లభిస్తుందని పేర్కొన్నారు. నగరవాసులు, పర్యాటకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లాలో అన్ని స్కానింగ్ కేంద్రాలను సందర్శించి స్కానింగ్ చేసే డాక్టర్లు, వారి విద్యార్హతలు, సెంటర్ యొక్క డాక్యుమెంట్లను పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం జిల్లా స్థాయి మల్టీ మెంబెర్ అప్రోప్రియేట్ అథారిటీ, జిల్లాస్థాయి ఎడ్వైజరీ కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఉత్తరాంధ్ర సంస్కృతికి అద్దం పట్టే 'కన్యాకుమారి'

◆ అందరూ చూడదగ్గ చిత్రం ◆ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర జీవన విధానానికి, సంస్కృతికి అద్దం పట్టే కుటుంబ కథా చిత్రం 'కన్యాకుమారి' అని, కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరూ చూడదగిన చిత్రమని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ అన్నారు. గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో కన్యాకుమారి చిత్ర యూనిట్ మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పాల్గొన్న శర్మ మాట్లాడుతూ వివిధ పార్టీలకు వెళ్లేటప్పుడు భుజించే చికెన్ బిర్యాని తిన్నంతవరకు చాలా బాగుంటుందని, ఆ తర్వాత రకరకాల ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. అయితే కన్యాకుమారి చిత్రం చూస్తే శుభ్రమైన పెరుగు అన్నం, ఆవకాయ నంచుకొని తింటే కడుపు ఎంత చల్లగా ఉంటుందో అంత గొప్పగా ఉంటుందని అన్నారు. చిత్ర దర్శకుడు అట్టాడ సృజన్ సినిమాను అద్భుతంగా తీశారన్నారు. ఒకే గ్రామంలో పుట్టి పెరిగిన అమ్మాయి, అబ్బాయి చిన్నతనం నుంచి ప్రేమలో పడతారన్నారు. అందులో అమ్మాయి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా అమెరికా వంటి దేశంలో స్థిరపడాలని భావించేది కాగా, అబ్బాయి అదే గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగించాలని భావిస్తుంటాడని, విరుద్ధమైన భావాల కలిగిన వీరిద్దరి ప్రేమ ఫలిస్తుందా, కలిసి ఎలా జీవిస్తారు ? అనే అంశాన్ని అద్భుతమైన సాహసంతో దర్శకుడు డీల్ చేశారని చెప్పారు. చిత్రం విజయవంతం కావడానికి దర్శకుడు ఎంతో కష్టపడ్డారన్నారు. నాలుగైదు కుటుంబాలు తెలుగు చిత్రసీమను శాసిస్తున్న ఈ రోజులలో ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా చిత్ర సీమలో నిలదొక్కుకోవడం ఒక సాహస మన్నారు. చిత్రంలో హీరో హీరోయిన్ పేర్లు విచిత్రంగా ఉంటాయన్నారు. హీరోయిన్ కన్యాకుమారి, హీరో తిరుపతి.. ఇవి రెండూ ఎప్పుడు కలవవన్నారు. ఇంత చక్కటి చిత్రాన్ని తీసిన ఇటువంటి దర్శకులను ప్రోత్సహించవలసిన అవసరం అందరికీ ఉందని, ముఖ్యంగా మీడియా ఆ పాత్ర నిర్వహించాలని ఆకాంక్షించారు. హీరోయిన్ పాత్ర ఎంతో సున్నితమైనది కాగా, ఆ పాత్రను హీరోయిన్ గీత సైనీ చాలా చక్కగా పోషించారని కొనియాడారు. ప్రముఖ కథ, నవల రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ మధు శాలిని సమర్పణలో ఎ రాడికల్ పిక్చర్స్ ప్రొడక్షన్‌పై సృజన్ దర్శకుడుగా నిర్మించిన చిత్రం కన్యాకుమారి అని చెప్పారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

చిత్రంలో హీరో విశాఖకు చెందిన శ్రీ చరణ్ రాచకొండ, హీరోయిన్ గీత్ సైనీ చాలా బాగా నటించారన్నారు. సాధారణంగా విశాఖపట్నం, అరకు ప్రాంతాలలో సినిమాల చిత్రీకరణలు జరుగుతాయని, అయితే ఈ చిత్రం పూర్తిగా శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి చుట్టుపక్కల ప్రాంతాలలో చిత్రీకరణ జరిగిందని తెలిపారు. ఆగస్టు 27న విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా నడుస్తోందని, అమెజాన్ ఒటిటిలో ప్రస్తుతం ఉందని తెలిపారు. దర్శకుడు అట్టాడ సృజన్ మాట్లాడుతూ తాను దర్శకత్వం వహించిన రెండో చిత్రం కన్యాకుమారి అన్నారు. సమావేశంలో గురజాడ సాంస్కృతిక వేదిక నిర్వాహకులు దండు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఊపిరి తీస్తూ..

మిట్టల్‌కు అనుమతులు దారుణం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ అయిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను నాశనం చేస్తూ, ప్రైవేటు మిట్టల్ కంపెనీకి నక్కపల్లి వద్ద ఆగమేఘాల మీద అన్ని అనుమతులూ ఇస్తూ ప్రజాభిప్రాయ సేకరణ జరపడం దుర్మార్గమని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఐదు సంవత్సరాల నుంచి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కార్మికులు, ప్రజలు, ప్రజా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టలేదన్నారు. అదే సమయంలో మిట్టల్ కంపెనీకి గనులు మంజూరు చేయాలని కూటమి ఎంపీలు అందరూ అడగడం, ప్రభుత్వం స్పందించడం చూస్తుంటే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా నష్టాలపాలు చేసి కార్పొరేట్ కంపెనీ అయిన మిట్టల్ కంపెనీకి ఊడిగం చేయడం కోసమేనని అర్థమవుతోందన్నారు. మిట్టల్ కంపెనీ వద్దని ఆ ప్రాంత ప్రజలందరూ పెద్ద ఎత్తున తమ నిరసనలను తెలియజేస్తున్నారన్నారు. అయినప్పటికీ శనివారం ప్రజాభిప్రాయ సేకరణ కోసం అన్ని ఏర్పాట్లనూ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. ఎలాగైనా ప్రజాభిప్రాయ సేకరణలో తమకు అనుకూలంగా చెప్పించుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. వందలాది మంది పోలీసులను పెట్టి ఎవరినీ ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చి తమ నిరసన తెలియజేయకుండా ఎక్కడికక్కడ అరెస్టులకు పూనుకుంటోందన్నారు. ఇది తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. తక్షణమే ప్రజాభిప్రాయ సేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : ప్రత్తిపాడు

O.S.No. 92/2023

Between :

దేవుపల్లి సోనియ

...వాది

మరియు

షేక్ సయ్యద్

S/o. షేక్ వల్లి, C/o. S.K.కాశీమ్ బుక్ సెంటర్, డోర్.నెం.15-745, లక్ష్మీనగర్, అరిలోవ కొలనీ, సెక్టరు-4, కొత్త పోలీసు బ్యారక్స్ గేట్, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.

...ప్రతివాది

పై నంబరు దావా లో శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు ప్రతివాదికి, కోర్టు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు ప్రతివాది షేక్ సయ్యద్ హాజరు నిమిత్తం **ది. 06-10-2025 తేదీన ఉదయం గం. 10.30 లకు** వాయిదా అయ్యి ఉన్నది. మీరు కానీ మీ ప్లీడరు గారు గానీ హాజరు అయి ఆక్షేపణలు తెలియజేయవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడం అయినది.

D. అశోక్ కుమార్, అడ్వకేట్

కాకినాడ, సెల్: 98483 18234

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT YELAMANCHILI.
I.A.No. 511/2025 IN I.A.248/2024 IN A.S. /2025

Between:
Pappu Thrinadhrao ... Petitioner
And:
Amjuri Appalanarsa and 9 others. ... Respondents

NOTICE

To:
R-8: Doddi Suryanarayana
S/o (L) Veeraswamy,age 75 years, R/o Ward No.29, Dr.No.49-34-19, Main road street, Akkayyapalem, Visakhapatnam District.
R-9: Doddi Neelakanta Veerabadrarao
S/o Suryanarayana, age 49 years, R/o Ward No.29, Dr.No.49-34-19, Main road street, Akkayyapalem, Visakhaptnam District.
.... Respondents 8 & 9

Please take notice that the above named petitioner has instituted the above petition against you and the same stands posted to **08.10.2025 at 10.30 A.M.** for your appearance on that day, you are personally or through advocate attend before the Hon'ble court on 08.10.2025 at 10:30 A.M. Failing which the matter will be heard and determined in your absence exparte as per law".
(By Court Order)

V.S.S.R.B.SRINIVAS,
Advocate, (E.No.AP492/1988]
Anakapalli,
Anakapalli District,
Cell:9440332949.

Dt.25.09.2025

మహా విశాఖ నగరపాలక సంస్థ
రహదారి అభివృద్ధి ప్రణాళికపై పౌరుల అభ్యంతరాలు సూచనలు

RC.No:2624/2023/Zone-V/ACP-V/G1 **Dt:25.09.2025**

కమీషనర్, మహావిశాఖనగరపాలకసంస్థ, విశాఖపట్నంవారు NH-16 Marriot Hotel Junction నుండి Madhavadhara Junction వరకు అప్రూవ్ కాబడిన 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును మొదటి ఫేజ్ నందు 60 అడుగుల గా విస్తరించుటకు ప్రతిపాదించి RDP No: 26/2024/ACP-V నందు ఆమోదము తెలిపియున్నారు. ఇందుపై ఈ క్రింది ఉదహరించిన స్థలము సదరు మాస్టర్ ప్లాన్ రోడ్డులో ఉన్నందున మరియు రోడ్డు అనుసంధానం నిమిత్తం సేకరించవలసి యున్నది అందుపై సదరు స్థల యజమానులకు G.O.Ms.No.119, dated 28-03-2017 మరియు దానిపై చేసిన సవరణల ప్రకారం మరియు గవర్నమెంట్ మెమో vide Govt. Memo. No: 2831058/M2/2025 Dt:06/09/2025ను అనుసరించి T.D.R.లు మంజూరు చేయవలసియున్నది.

S. No.	Name of the Road	Affected Property Owner Name	Survey Number	Effected Site Extent in Sqmts
1.	Marriot Hotel Junction to Madhavadhara Junction Stretch-I	Mantri Surya Narayana S/o M. Polayya	106 of Marripalem Village	35.28 Sqmts
2.		Pydi Tulasamma W/o P. Suryanarayana		10.45 Sqmts
3.		Madaka Jayalakshmi, W/o Madaka Adinarayana		27.65 Sqmts
4.		Chokkappu Annapurna W/o Ch. Appalaswamy Late		29.25 Sqmts
5.		Korikana Lakshmi W/o K. Apparao		9.92 Sqmts
6.		Potnuru Bangaramma W/o P. Nookaraju Late		38.13 Sqmts
7.		Pendurthi Gyramma		24.79 Sqmts
8.		Mahareeba W/o Meer Musthaffa Late		20.4 Sqmts
9.		Bevara Ammadamma W/o Appalanaidu		4.4 Sqmts
10.		Bankapalli Varalakshmi W/o B. Krishna		16.4 Sqmts
11.		Goka Santhi W/o Goka Ramesh		31.99 Sqmts
12.		Sodi Papayyamma W/o Sadi Venkatarao		14.4 Sqmts

కావున ప్రభుత్వము వారు నూతనముగా సడలించిన నిబంధన ప్రకారముపైన తెలిపిన రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులకు టి.డి.ఆర్. ఇచ్చు విషయమై ఏవైనా అభ్యంతరములు / సూచనలు ఉన్నయెడల జి.వి.యం.సి ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి 7 రోజులలోపు జి.వి.యం.సి. వారికి తెలియజేయవలెను అభ్యంతరములు/సూచనలు మొదలగునవి లేనియెడల పై అభ్యర్థికి టి.డి.ఆర్. ఇచ్చువిషయమై నిబంధనల ప్రకారము ఆమోదము తెలుపబడునని తెలియజేయడమైనది.

కమీషనర్ తరుపన జి.వి.యం.సి.

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

• అనుమతుల్లేకుండా ఇష్టారాజ్యంగా కట్టడాలు • నోటీసులతోనే కాలం వెల్లదీస్తున్న జివిఎంసి

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి ఐదో జోన్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే విమర్శలున్నాయి. అనుమతుల్లేకుండా కొన్ని, అనుమతులకు మించి మరికొన్ని ఇష్టానుసారంగా నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. అనుమతులిచ్చిన వాటికంటే అదనపు అంతస్తులు ఎటువంటి నిబంధనలు పాటించకుండా నిర్మాణం చేస్తున్నా, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు దృష్టి పెట్టకపోవడంతో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట లేకుండా పోతుందనే చెప్పాలి. కొన్ని చోట్ల సంబంధిత ప్లానింగ్ సెక్రటరీల భరోసాతోనే నిర్మాణదారులు నిబంధనలకు నీళ్లొదులుతున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. కేవలం నోటీసులతోనే కాలం వెల్లదీస్తున్న అధికారుల నిర్వాకం కూడా అక్రమాలకు ఊతమిచ్చేలా ఉందని పలువురు అంటున్నారు.

జివిఎంసి ఐదో జోన్‌లో పరిశీలిస్తే, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు ఎన్‌కెఎంఎల్ బేకరీపై ఎటువంటి అనుమతులు లేకుండా రెండు ఫ్లోర్లు అదనపు అంతస్తులు నిర్మాణం సాగుతోంది. నిర్మాణదారుడు కూటమి కార్పొరేటర్‌ను సంప్రదించి, ప్లానింగ్ సెక్రెటరీ దృష్టిలో పెట్టి, నిర్మాణం చేసుకుంటున్నాడని ఆరోపణలు న్నాయి. 45వ వార్డు ఎస్ఆర్ నగర్‌లో జి ప్లస్ టు భవనాలకు అనుమతులు తీసుకొని అదనపగా మరో అంతస్తు నిర్మిస్తున్నా, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి పట్టడం లేదంటే ఏమనుకోవాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే మూడోజోన్ 25వ వార్డు సీతంపేట దుర్గ గణపతి ఆలయం వెనక ప్రైమరీ స్కూల్ ఎదురుగా జి ప్లస్ త్రీ అనుమతులు తీసుకుని, అదనపు అంతస్తును భవన యజమాని నిర్మిస్తున్నాడు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నా తమకేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరించడం ఆరోపణలకు తావిస్తోంది. ఇదే విధానం కొనసాగితే నగరం నిండా అక్రమ నిర్మాణాల మయం కావడం ఖాయమని అంటున్నారు. తర్వాత ఎపుడో వీటన్నింటిపై ఎవరో ఒక అధికారి వచ్చి దృష్టి పెడితే నిర్మాణదారులు నష్టపోవడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఆదిలోనే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

సీతంపేట, ఎఎస్ఆర్ నగర్‌లలో అనుమతులకు మించి అదనపు అంతస్తుల నిర్మాణాలు

అక్కయ్యపాలెంలో అనుమతుల్లేకుండానే అదనపు అంతస్తు

నోటీసులిచ్చాం

సీతమ్మధార ఎఎస్ఆర్ నగర్‌లో అక్రమ నిర్మాణంపై టిపిబిఒ పవన్ మాట్లాడుతూ నిర్మాణదారునికి నోటీసులు ఇచ్చామని, విషయం ఉన్నతాధికారుల దృష్టిలో ఉందన్నారు. ఎన్‌కెఎంఎల్ బేకరీపై అనుమతుల్లేకుండా సాగుతున్న నిర్మాణంపై టిపిబిఒ సూర్య వివరణనిస్తూ, దీనిపై వచ్చిన ఫిర్యాదులు ఉన్నతాధికారుల దృష్టిలో ఉన్నాయని, ముందుస్తుగా నోటీసు కూడా ఇచ్చామన్నారు. సీతంపేట దుర్గ గణపతి ఆలయం వద్ద అక్రమ నిర్మాణంపై ప్లానింగ్ సెక్రటరీ నిర్మల స్పందిస్తూ, నిర్మాణదారుడికి నోటీసులివ్వడంతోపాటు, ఎటువంటి పనులు చేపట్టొద్దని సూచించామన్నారు

నేరాలు ఘోరాలు

ఆటో డ్రైవర్ దారుణహత్య

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కంచరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిక్కవానిపాలెంలో ఆటోడ్రైవర్ హత్యకు గురైన సంఘటన సంచలనం కలిగించింది. కంచరపాలెం పోలీసులు అందజేసిన సమాచారం ప్రకారం గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. కంచరపాలెం పరిధిలోని తిక్కవానిపాలెంలో నివాసముంటున్న నాగలి గణేష్ కుమార్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి తిక్కవానిపాలెం సమీపంలో శివాలయం ఎదురుగా ఉన్న రైల్వే ఖాళీ స్థలంలో రౌడీషీటర్ తరుణ్, మరో ముగ్గురితో కలిసి మద్యం తాగాడు. అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో మద్యం మత్తులో వీరి మధ్య వివాదం జరిగింది. దీంతో వీరంతా పెద్దగా కేకలు వేసుకుంటూ గొడవ పడుతుండడంతో సమీపంలో ఉన్న గణేష్‌కుమార్ అక్కడికి చేరుకున్నాడు. ఘర్షణలో అక్కడ ఉన్న రాడ్ బెండింగ్ క్రత్తో తరుణ్, గణేష్ తలవెనుక కొట్టడంతో తీవ్రంగా రక్తస్రావమై అక్కడికక్కడే గణేష్‌కుమార్ మృతి చెందాడు. నైట్ రౌండ్స్‌లో ఉన్న పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురికి తరలించారు. ముద్దాయిలపై కేసు నమోదు చేశామని వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హ్యాక్‌థాన్ ప్రారంభం

ప్రజాశక్తి - ఆనందపురం : మండలంలోని గొంప్యాం నడింపల్లి సత్యనారాయణరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని సిఎస్ఇ, సిఎస్ఎం, సిఎస్‌డి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక 'హ్యాక్ విత్ వైజాగ్ 3.0' హ్యాక్‌థాన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. 30 గంటలపాటు నిరంతర కొనసాగే హ్యాక్‌దాన్‌లో 552 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 273 మంది ఇతర విశ్వవిద్యాలయాలు, ప్రతిష్టాత్మక కళాశాలలకు చెందినవారున్నారు. గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ భరణి మాట్లాడుతూ, హ్యాక్‌థాన్ ప్రాముఖ్యత, తాజా పారిశ్రామిక ధోరణులపై వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, క్రిటికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు విద్యార్థులు ఇలాంటి వేదికలను వినియోగించుకోవాలన్నారు. సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. శ్రీరామమూర్తి, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రసాదరాజు, సంస్థ చైర్మన్ ఎన్. సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

సమస్యలపై న్యాయవాదుల సంతకాల సేకరణ

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన కోర్టు భవనంలో కరపత్రాలను పంపిణీ చేస్తూ సంతకాలను సేకరించారు. ఐలు, రాష్ట్ర న్యాయవాదుల సంఘం పిలుపుమేరకు సంతకాలను సేకరించి సోమవారం కలెక్టర్‌కు సమర్పిస్తామని ఐలు ప్రధాన కార్యదర్శి నూకల వెంకటేశ్వరరావు తెలిపారు. న్యాయవాదుల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, న్యాయవాదులకు మరణాంతర రూ.10 లక్షల పరిహారం, ఆరోగ్యబీమా కార్డులు, బార్ అసోసియేషన్ ఆధునీకరణ, డిజిటల్ గ్రంథాలయాల అభివృద్ధి, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.పదివేల భృతి, ల్యాప్‌టాప్‌లకు వడ్డీలేని రుణాలు, అర్హులకు ఇళ్లస్థలాలు, ప్రభుత్వం ప్రకటించిన 100 కోట్ల గ్రాంట్‌ను వెంటనే ఏపి బార్ కౌన్సిల్ జమ చేయడం వంటి హామీలను నెరవేర్చాలని కోరారు

పి4పై సచివాలయ సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి -పద్మనాభం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 16 సచివాలయాల సిబ్బందికి పి4 సర్వేపై శుక్రవారం ఎఒ ఎవో జయ విజయ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నగేష్‌కుమార్ మాట్లాడుతూ, పి4లో బంగారు కుటుంబాల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు . జిల్లా కలెక్టరేట్ నుంచి వచ్చిన నలుగురు రిసోర్స్‌పర్సన్లు పి4 సర్వేపై అవగాహన కల్పించారు అయితే కొందరు గైర్హాజరుపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.P. 132/2024 in Dispute No.169/2021

Between:
M/s. Sirivarshini Chit Fund Private Limited, Visakhapatnam ...Decree Holder
And:
R.V. Sai Lakshmi & 4 others ...Judgement Debtor's

NOTICE

To,
J.Dr No.3: Atta Bhaskara Rao, S/o. (Late) Ramadas, Hindu, aged about 28 years, Working as KH Helper, Mechanical Department, Diesel Loco Shed, East Coast Railway, Visakhapatnam, R/at Quarter No.87-D, Railway Quarters, Marripalem, Visakhapatnam-18.

Please take notice that the Decree Holder has filed the above Execution Petition under Order 21 Rule 48 of C.P.C. against you for attachment of salary. The above E.P. stands posted to **13-10-2025** for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on **13-10-2025** by **10:30 A.M.**, either in person or through an Advocate duly instructed by you, or otherwise the above E.P. will be determined in your absence and against you.

(By Order of the Hon'ble Court)
B.V. Ramanjaneya Rao,
Advocate
49-28-9, Madhuranagar,
Visakhapatnam

BEFORE THE HONURBLE COURT OF THE PRINCIPAL JUNIIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P.No. 54/2023 IN O.S.No.900/2023

Between:
MARNI SIRNIVASARAO ... D.Hr / Plaintiff,
And:
Y. SOWJANYA ... J.Dr/Defendant

PROERTY PUBLIC AUCTION NOTICE

All the public hearby informed that the below mentioned schedule property under public auction conducted in open court i.e., Principal Junior Civil Judge at Bheemunipatnam, on 13-10-2025 at 10:30am, so all public who participated in public auction have appear before the above mentioned Hon'ble court and participated as per their wish.

SCHEDULE PROPERTY

All that the site measuring 58.08 Sq.yrds, being undivided and specified share out of total extent of 6201 Sq.yrds, together with Flat No. 507 in 4th floor with a total buildup area. 1005 Sft., (including Common areas) bearing D.No. 2-98/4/86. 4F-B-507. Municipal Assessment No. 1086056060, Electricity Service No. 116597M024 and one car parking in stilt floor, B Block, of MVV Enclave, covered by Patta No's 583 &533. S.No. 281,281/3P and 281/14 of Madhurawada Village. Within the limits of Visakhapatnam Municipal Corporation area and Madhurawada SRO, Visakhapatnam district.. and flat no. 507 4th floor bounded as follows:-
EAST : Setback Space
SOUTH : Open Space and Flat No. 509
WEST : Entrance and Corridor
NORTH : Stair Case and Flat no. 505

N.VENU GOPALA RAO
Advocate,
Visakhapatnam
PH: 9966361780.

దుకాణాల తొలగింపుపై చిరు వ్యాపారుల ఆందోళన

జివిఎంసి జోనల్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి -భీమునిపట్నం : పండగ పూట తమ ఉపాధిని దెబ్బతీసి, అన్యాయంగా దుకాణాలను తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులు డిమాండ్ చేశారు. శుక్ర వారం జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయాన్ని సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ముట్టడించారు ఉదయం 9 గంటలకే కార్యాలయానికి చేరుకుని, ప్రధాన మార్గం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఉద్యోగులను, సిబ్బందిని కార్యాలయం లోపలకు వెళ్ల నీయకుండా అడ్డుకున్నారు. జెడ్‌సి ఒమ్మి అయ్యప్పనాయుడు కార్యాలయానికి చేరుకోగా అప్పటికే అక్కడికి చేరుకున్న సిఐ తిరుమలరావు, ఎస్ఐలు హరీష్, గౌరి తౌలుత సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి తో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించరాదని స్పష్టం చేశారు. దీనికి సిఐటియు నేత మూర్తి బదులిస్తూ చిట్టివలస ఇఎస్ఐ ఆసుపత్రి ప్రహరీని ఆనుకుని కేంద్ర ప్రభుత్వ స్థలంలో ఏళ్ల తరబడి చిన్న దుకాణాలు వేసుకుని జీవనం సాగిస్తున్న వారిపై టౌన్ ప్లానింగ్ అధికారులు కక్షపూరితంగా వ్యవహరించారని, దసరా పండుగ వరకు గడువివ్వమని బతిమిలాడినా ఒప్పుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వస్థలంలో దుకాణాలపై జివిఎంసి జులుం ఏంటని ప్రశ్నించారు. దౌర్జన్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సిఐ స్పందిస్తూ, ఇఎస్ఐ స్థలంలో దుకాణాలు పెట్టుకునేందుకు సంబంధిత అధికారులు అనుమతిపత్రాలిస్తే వాటిని తనకివ్వాలని, జివిఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరమించారు. నాలుగు రోజుల్లో తమకు న్యాయం చేయాలని చిరువ్యాపారులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, మండల అధ్యక్షులు నీలాపు రాము, బాధితులు దువ్వి నరసింగరావు, ప్రసాద్, రామునాయుడు, సురేష్ పాల్గొన్నారు

బాధ్యులపై చర్యలకు డిమాండ్

జోనల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేస్తున్న చిరు వర్తకులు

హాకర్ జోన్ ఏర్పాటు చేసే వరకు వ్యాపారాలు చేసుకోనివ్వాలి

పెందుర్తి : హాకర్ జోన్ ఏర్పాటు చేసే వరకు చిరు వ్యాపారులకు ప్రస్తుతమున్న చోటే వ్యాపారాలకు అనుమతినివ్వాలని యూనియన్ నేతలు కోరారు. శుక్రవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎనిమిదో జోన్ కార్యాలయం నుంచి చిరువ్యాపారులు ర్యాలీగా వెళ్లి ఎఐటియుసి ఆధ్వర్యంలో 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. యూనియన్ నాయకులు ఆర్ శ్రీనివాస్, వై రాంబాబు. చిరువ్యాపారుల సంఘం నాయకులు రాజు ఈశ్వరరావు, కుమారి,ప్రదీప్, శ్రీను, బుజ్జి, నాని పాల్గొన్నారు దీనిపై కార్పొరేటర్ స్పందిస్తూ జివిఎంసి కమిషనర్‌తో మాట్లాడతానని హామీనిచ్చారు.

ఉత్సాహంగా చౌక్‌బాల్ పోటీలు

క్రీడాకారులతో రాజబాబు, పాఠశాల నిర్వాహకులు, తదితరులు

ప్రజాశక్తి- ఆనందపురం: మండలంలోని పాలవలస గ్రామంలోని అసెంట్ స్కూల్‌లో 16వ జాతీయ జూనియర్ చౌక్‌బాల్ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు, రిఫరీలు ఉత్సాహంగాప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు పాల్గొని మాట్లాడుతూ, జాతీయస్థాయి పోటీలు మారుమూల గ్రామం మజ్జివలస అసెంట్ స్కూల్‌లో నిర్వహించడం అభినందనీయమన్నారు. దీని ద్వారా చదువుతోపాటు ఆటలకు అసెంట్ స్కూల్ ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టమౌతోందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కొలగాని శంకరరావు మాట్లాడుతూ, పోటీలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. గతేడాది తమ పాఠశాల నుంచి జాతీయ పోటీలకు ఆరుగురు ఎంపికయ్యారన్నారు. పాలవలస సర్పంచ్ నాగోతు అచ్చియమ్మ, తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి.నాయుడు, మజ్జి వెంకటరావు, అసెంట్ స్కూల్ డైరెక్టర్ బంగారునాయుడు, ఎపి చౌక్‌బాల్ అసోసియేషన్ సిఇఒ శివకుమార్, జిల్లా సెక్రటరీ, గాదిపిల్లి సురేష్, బమ్మిడి తారక్, తమ్మిన అప్పలరాజు, కుప్ప రామలక్ష్మి, రాకేష్ పాల్గొన్నారు. క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు.

పట్టుదలతో కృషి చేస్తే లక్ష్యసాధన

అవంతిలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-తగరపువలస : ఎంచుకున్న రంగం ఏదైనా లక్ష్యం, ఆలోచనలు ఉన్నతంగా ఉండాలని, వాటి సాధనకు పట్టుదలతో కృషి చేసి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చడంతోపాటు భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం అవంతి పాలిటెక్నిక్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలన్నారు. పాలిటెక్నిక్ చదువు పూర్తయ్యాక మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఎయు విశ్రాంత ప్రొఫెసర్ బి.అప్పారావు మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధితో మంచి అవకాశాలు వస్తాయన్నారు. విజయనగరం, జెఎన్‌టియు జెవి అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ కె చంద్రభూషణరావు మాట్లాడుతూ చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలన్నారు. రావాడ, అవంతి రీసెర్చ్ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కరరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ హెచ్‌ఎం దొర, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

అన్నసమారాధన

అన్నసమారాధనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి

ప్రజాశక్తి -గాజువాక: జివిఎంసి 87వ వార్డులో శెట్టి బలిజి సేవా సంఘం ఆధ్వర్యంలో రథాలమ్మ దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వడ్లపూడిలో అన్నసమారాధన నిర్వహించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చింతలపూడి వెంకటరామయ్య, వార్డు నాయకులు సాగి విజయరామరాజు, ఇల్లపు రాము, గెద్దాడ రాంబాబు, గెద్దాడ చిన్నప్పన్న, గెద్దాడ అప్పారావు, కర్రి నాగేశ్వరరావు, మేస్త్రి అంజయ్య, గుంట్ల శ్రీను కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

వలలకు చిక్కని చేపలు

ఉపాధికి చిక్కులు!

- బతుకు భారమై సంప్రదాయ మత్స్యకారుల విలవిల
- మూడు నెలలుగా గణనీయంగా తగ్గిన చేపల లభ్యత
- వాతావరణ మార్పులే కారణమంటున్న నిపుణులు

చేపల లభ్యత లేకపోవడంతో ఒడ్డుకే పరిమితమైన సాంప్రదాయ బోట్లు, తెప్పలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : సముద్రంలో సంప్రదాయంగా చేపల వేట జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకారులు జీవనం నానాటికీ దుర్భరంగా మారుతోంది. చేపల లభ్యత తగ్గడంతో ఎలా బతకాలని ఆందోళన చెందుతున్నారు. మండలంలో అన్నవరం మొదలుకుని జివిఎంసి నాలుగో వార్డు మంగమారిపేట వరకు సుమారు 18 కిలో మీటర్ల తీర ప్రాంతంలో చేపల వేట జీవనాధారంగా అనేక కుటుంబాలు ఉంటాయిన. 480 సాంప్రదాయ, మోటారు బోట్లతో వీరు చేపల వేట సాగిస్తున్నారు

ఏటా ఏప్రిల్ 14 నుంచి జూన్ 15 వరకు 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేటను ప్రభుత్వం నిషేధిస్తోంది. తర్వాత ప్రస్తుత సీజన్‌లో వేటకు వెళితే, ఆశించిన స్థాయిలో చేపలు పడకపోవడంతో మత్స్యకారులు ఉసూరుమంటూ వెనుదిరిగి వస్తున్నారు. వేకువజామున 3 ,4 గంటల సమయంలో చిమ్మచీకట్లో వేటకు బయలుదేరిన గంటల తరబడి వేటచేసినా ఒట్టిచేతులతోనే వెనుదిరిగి రావాల్సిన దుస్థితిపై మత్యకారులుఆవేదన చెందుతున్నారు. వేట విరామం తర్వాత గడచిన మూడు నెలల్లో తమ వలలకు సరిపడా చేపలు చిక్కిన పరిస్థితిలేదని, ఇలాగైతే కుటుంబాలతో జీవనం ఎలాగ మత్స్యకారులు వాపోతున్నారు. ఆగస్టు నుంచి పరిస్థితి తలకిందులై, చేపల లభ్యత క్రమంగా తగ్గుతూ వచ్చి సెప్టెంబర్ నాటికి పూర్తిగా పడిపోయిందని ఆందోళన చెందుతున్నారు.

కారణాలెన్నో...

మత్య సంపద తగ్గడానికి వాతావరణ మార్పులే కారణమని నిపుణులు అంటున్నారు. సముద్ర ఉపరితలం వేడెక్కడంతో చేపలు, రొయ్యలు చల్లదనం కోసం లోతైన ప్రాంతాలకు వెళ్ళిపోతున్నాయి. అంత లోతుకు వెళ్ళి వేట సాగించే సాంకేతికత, వనరులు సాంప్రదాయ మత్స్యకారులకు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల కాలుష్యం పెరిగిపోయి మత్స్యసంపద నశించి పోతుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డీజిల్ భారం పెరిగి, వేట గిట్టుబాటు కావడం లేదని మరికొందరు వాపోయారు

బతుకు భారంగా ఉంది..

చేపల వేట పరిస్థితులు మునుపటిలా లేవు. వేటకు వెళ్తే నరవ వలకు కానా కడతలు, వంజరాలు, కవ్వళ్లు ఎక్కువగా పడేవి. మూడు నెలలుగా ఆశించినట్టుగా చేపలు వలకు రావడం లేదు. తరచూ వర్షాలు,వాయుగుండాలు చేపల వేటకు ఆటంకంగా ఉన్నాయి.

శీరం గారయ్య, మత్స్యకారుడు ఎగువ పేట, భీమిలి

ప్రభుత్వమే ఆదుకోవాలి

ఎగువ పేటలో 40 తెప్పలు, బోయివీధి, తోటవీధిలో చెరో 20 తెప్పలుండగా, ఒక్కో తెప్పపై ఆరేడుగురు వేటకు వెళ్తుంటాం. వచ్చిన చేపలు వాటాలు వేసుకుని ఇక్కడే అమ్మి, వచ్చిన సొమ్ముతో జీవనం సాగిస్తున్నాం. మూడు నెలలుగా వేట గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

- ఎస్ కనకరాజు, మత్స్యకారుడు,భీమిలి

పెట్టుబడులు పెరుగుతున్నాయి

తెప్ప తయారీకి, వలకు అవసరమైన ముడి సరుకు ధరలు పెరిగాయి. దాదాపు రూ 4 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. ఇంత పెట్టుబడి పెట్టి వేట సాగించినా తగినంత చేపలు పడడం లేదు.

-గరికిన చిన్న, మత్స్యకారుడు, ఎగువ పేట, భీమిలి

హానికర సిమెంట్ ఫ్యాక్టరీ వద్దు

- 8న ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకత తెలపాలి : వార్వా, నివాస్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వార్వా, నివాస్, జెవివి నేతలు

ప్రజాశక్తి-గాజువాక.: గాజువాక ప్రాంత ప్రజలకు హాని చేసే ఆదానీ గ్రూపు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెదగంట్యాడలో ఏర్పాటుకిచ్చిన అనుమతులను రద్దు చేయాలని వార్వా, నివాస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీనగర్ గురజాడ కళాక్షేత్ర భవనంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్వా ప్రధాన కార్యదర్శి బిబి. గణేష్ మాట్లాడుతూ, పెదగంట్యాడ మండలంలో 20 ఎకరాల విస్తీర్ణంలో సిమెంట్ యూనిట్ ఏర్పాటైతే రామచంద్రనగర్, స్వాతంత్ర నగర్, సుందరయ్య నగర్, శ్రీనగర్, బర్మా కాలనీ, డెయిరీ కాలనీ, సర్దార్ నెస్ట్, నోవా తదితర అపార్ట్‌మెంట్ల కాలుష్యకోరల్లో చిక్కుకోవడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాంట్‌లో సిమెంట్ ఉత్పత్తికి క్లింకర్, జిప్సం, ఫ్లై యాష్, స్లాగ్ మొదలైన వాటితో తీవ్ర దుమ్ము కాలుష్యం అలుముకుంటుందన్నారు. ఇప్పటికే గంగరవం పోర్టు కాలుష్యంతో అల్లాడి పోతున్న ఈ ప్రాంత ప్రజలకు ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీతో కష్టాలు మరింత తీవ్రమౌతాయన్నారు. గంగవరం పోర్ట్ నుండి క్లింకర్, జిప్సం, ఎన్‌టిపిసి నుంచి ఫ్లైయాష్ రోడ్డుమార్గానే తెస్తారని, సిమెంట్ ఉత్పత్తిలో భాగంగా ప్లాంట్‌లో జరిగే గ్రైండింగ్, క్రాసింగ్, ప్రెస్సింగ్ వంటి కార్యకలాపాలతో వాతావరణంతోపాటు పెద్ద శబ్దాలు కాలుష్యం వస్తుందని వాపోయారు. వార్వా నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్ట నారాయణమూర్తి మాట్లాడుతూ, సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో భూగర్భ జలాల పూర్తిగా కలుషితమైపోతాయన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ ఎం రమేష్‌కుమార్ మాట్లాడుతూ, సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యంతో ప్రధానంగా కిడ్నీలో దెబ్బతింటాయన్నారు. గాజువాక జోన్ వార్వా కార్యదర్శి బివివి త్రినాధస్వామి మాట్లాడుతూ, కాలుష్యకారక సిమెంట్ ఫ్యాక్టరీని అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వార్వా ప్రెసిడెంట్ ఎన్ ప్రకాశరావు మాట్లాడుతూ, వచ్చేనెల 8న ప్రజాభిప్రాయ సేకరణలో అందరూ పాల్గొని, వ్యతిరేకత తెలపాలన్నారు. స్థానిక నాయకులు ఎస్ వీరయ్య, ఆర్‌టిసి రాజు, స్నేహపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కె.రాజు పాల్గొన్నారు.

పిఎం ఆవాస్ యోజనపై అవగాహన

ప్రజాశక్తి భీమునిపట్నం : పిఎం ఆవాస్ యోజన పథకంపై జివిఎంసి మూడో వార్డు ఎగువపేటలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, సి ఎస్ డి టి, కె శ్రీనివాసరావు, హౌసింగ్ డిపార్ట్మెంట్ వర్క్ ఇన్ స్పెక్టర్ రమణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నూకరాజు, పార్టీ నాయకులు కొక్కిరి అప్పన్న, పోతురాజు, గురువులు, శివ, ఎస్ జోగారావు పాల్గొన్నారు.

10లోగా ఇ క్రాప్ నమోదు

ప్రజాశక్తి- సీతమ్మధార: వచ్చేనెల 10లోగా రైతు సేవా కేంద్రాల్లో రైతులందరూ ఇ క్రాప్ నమోదు చేసుకోవాలని హార్టీకల్చర్ అధికారి సోనీ సూచించారు శుక్రవారం సీతమ్మధార రైతు బజార్‌లో రైతులతో మాట్లాడుతూ, తమకున్న భూముల్లో పండిస్తున్న పంటల వివరాలకు సంబంధించిన ఆధారాలను రైతు సేవా కేంద్రాల్లో సమర్పించి, నమోదు చేయించుకోవాలన్నారు. రైతు బజార్ ఎస్టేట్ అధికారి కొండబాబు ఉన్నారు.

ఎమ్మెస్కేను కలిసిన ఆడారి

ఎమ్మెస్కేకు జ్ఞాపిక బహూకరణ

ప్రజాశక్తి- సీతమ్మధార : బిసిసిఐ మాజీ చీఫ్ సెలెక్టర్, జాతీయ క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్‌ను ఆయన నివాసంలో శుక్రవారం కర్షక దేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆడారి కిషోర్‌కుమార్ కలిసారు. రాష్ట్రంలో క్రికెట్ మరింత విస్తరణకు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెస్కే మాట్లాడుతూ అమరావతిలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 13.5 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఎపిలో క్రీడల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఈసందర్భంగా కిశోర్‌కుమార్ ఎమ్మెస్కేకు వివరించారు.

డెంగీ, మలేరియాపై అవగాహన

ప్రజాశక్తి -గాజువాక :డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా ఇతర వ్యాధుల నివారణకు, వాటికి కారణమైన దోమలు, వాటి లార్వాలను అరికట్టడంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జివిఎంసి అధికారులు సూచించారు. శుక్రవారం వడ్లపూడిలో జివిఎంసి గాజువాక జోన్ ఆధ్వర్యంలో సీజనర్ వ్యాధుల నివారణపై కళాజాత ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చేయడం ద్వారా దోమలను అరికట్టవచ్చుని, తద్వారా వ్యాధులను నియంత్రించవచ్చన్నారు. వ్యాధులు ప్రబలిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యసేవలు పొందితే ప్రాణాంతకం కాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జివిఎంసి, మలేరియా విభాగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

కార్మికుల పని గంటల పెంపుపై ఐద్వా నిరసనలు

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు, ఐద్వా నేతలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కార్మికుల పని గంటల పెంపును రద్దు చేయాలని, మహిళలకు నైట్ డ్యూటీలు వేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎన్.మాధవి, వై.సత్యవతి మాట్లాడుతూ పని గంటలు పెంచడం అంటే కార్మికులకు ద్రోహం చేయడమేనని అన్నారు. రోజుకు 8 గంటల పని విధానం ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల రాలేదన్నారు. అందుకోసం జరిగిన పోరాట చరిత్రను వివరించారు. పాలకులు ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టి ధనవంతులు, కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ దేశాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. కార్మికులకు నష్టం చేకూర్చేలా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను దేశంలో ఏ రాష్ట్రమూ అమలు చేయకపోయినా చంద్రబాబు అత్యంత వేగంగా ఎపిలో అమలుకు పూనుకోవడం దారుణమన్నారు. పట్టపగలే మహిళలకు భద్రత కల్పించ లేని ప్రభుత్వాలు రాత్రి సమయాల్లో ఏ విధంగా రక్షణ కల్పిస్తాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్.వరలక్ష్మి, డి.కొండమ్మ, సి.హెచ్.సుమిత్ర, ఎస్.విజయలక్ష్మి, జి.లక్ష్మి, కె.అనురాధ, కె.కుమారి, ఆర్.విమల, సుజాత, శారద, భవాని, బి.సత్యవతి పాల్గొన్నారు.

పరవాడ : కార్మికుల పని గంటలు 8 నుండి 13 గంటలకు పెంచడాన్ని, స్త్రీలకు రాత్రి డ్యూటీలకు అనుమతిస్తూ అసెంబ్లీలో నిర్ణంచడాన్ని వ్యతిరేకిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శుక్రవారం దేశపాత్రునిపాలెం వద్ద మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం మాట్లాడుతూ పని గంటలు పెంపు వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారని, దీని వల్ల వారు అనారోగ్యాలు, రక్తహీనత, మానసిక ఒత్తిడులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, ప్రయాణ కష్టాలు, ఒత్తిడులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో మహిళలకు నైట్ డ్యూటీలు విధించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఐద్వా డివిజన్ అధ్యక్షురాలు కె.వేణి, వై.ఈశ్వరమ్మ, ఆర్.హైమ, కే.లక్ష్మి, కే.రమణమ్మ, ఎంఎస్.వెంకటేష్, సత్యవతి, రమణమ్మ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఐద్వా నేతలు, మహిళలు

రైల్వే స్టేషన్‌లో విద్యార్థులకు వీడ్కోలు పలుకుతున్న జెవివి నేతలు

జెవివి ఆధ్వర్యాన సైన్స్ టూర్‌కు విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి : జన విజ్ఞాన వేదిక సైన్స్ టూర్‌లో భాగంగా అనకాపల్లి జిల్లా నుండి జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎంఎస్‌విఎస్‌పి.వర్మ, జిల్లా యూత్ సబ్ కమిటీ కన్వీనర్ టి.నాగచంద్ర ఆధ్వర్యంలో 45 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శుక్రవారం హైదరాబాద్‌కు బయల్దేరారు. ఈనెల 30 వరకు అక్కడ శాస్త్రీయ చింతన పెంపొందించుకునే ఉద్దేశంతో వివిధ సైన్స్ మ్యూజియంను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి రైల్వే స్టేషన్ వద్ద జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కే.త్రిమూర్తులు, అనకాపల్లి జిల్లా కోశాధికారి బి. ఉమామహేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక ప్రాధాన్యతను, సైన్స్ టూర్ ప్రాధాన్యతను తెలియజేస్తూ సైన్సు టూర్ను విజయవంతంగా ముగించుకొని రావలసిందిగా విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు.

వ్యవసాయాధికారులు సూచించిన పురుగు మందులే వాడాలి

ప్రజాశక్తి-యలమంచిలి : వరి పొలాలకు సోకిన తెగుళ్లకు తమకు తోచినట్లు కాకుండా వ్యవసాయాధికారులు సూచించిన పురుగు మందులనే వాడాలని యలమంచిలి మండల వ్యవసాయాధికారి పోలిమేర మోహనరావు సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తపాలెం వరిపొలాలను ఆయన పరిశీలించి రైతులకు పురుగు మందులపై అవగాహన కల్పించారు. దోమ, పాసి తెగులుకు మెట్రోజోల్ 200 లీటర్ల ద్రావణం ఎకరాకు పిచికారి చేయాలని, కేవలం దోమ కాటు ఒక్కటే ఉన్నట్లయితే ఎసిఫేట్ 350 గ్రాములు 200 లీటర్లనీటిలో కలిపి పిచికారీ చేయాలని, పొలాలు ఎర్రబారినపుడు దోమ లేనట్లయితే పొటాష్ 20 కేజీలు, తక్కువ యూరియా వేసుకోవాలని సూచించారు. ముదిరిన నారు వేసుకున్న రైతులు 20శాతం యూరియా చొప్పున నాలుగు దఫాలుగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో విస్తరణాధికారి అరుణ, రైతులు సన్యాసినాయుడు, వెంకటరమణ, వీరునాయుడు పాల్గొన్నారు.

30 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం గంగాదేవి అమ్మవారి గుడి వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బంది శుక్రవారం వాహన తనిఖీలు చేసే సమయంలో 30 కేజీల గంజాయి పట్టుబడింది. సీఐ స్వామినాయుడు అందించిన వివరాలు ప్రకారం... మారుతి స్విఫ్ట్ కారు తనిఖీ చేయగా, ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. వారిలో మాకవరపాలెం మండలం, భీమబోయినపాలెంకి చెందిన డ్రైవర్ మురుకుట్టి ఈశ్వర్ సాయి సతీష్‌ను పట్టుకోగా, మరో వ్యక్తి పారిపోయాడు. కారు డిక్కీలో 5 ప్యాకెట్లలో 30.5 కిలోల గంజాయి పట్టుబడింది. దీని విలువ 3 లక్షలు 5 వేలు ఉంటుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మురుకుట్టి ఈశ్వర్ సాయి సతీష్‌పై ఇప్పటికే రెండు గంజాయి కేసులు ఉన్నట్లు బయటపడింది. సీఐ అల్లు స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేసులో ఉన్న మిగతా నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సిబ్బంది నియామకం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ సిబ్బందిని నియమించినట్లు ఏఈ జి.సోమరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాంతాల వారీగా నియమించిన సిబ్బంది దృష్టికి సమస్యలను తీసుకువెళ్లాలని సూచించారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం కాకుంటే ఏఈ జి.సోమరాజు 9440812542, డిఈ సురేష్ కుమార్ 9491049792, ఈఈ ఏపిఎస్ఎం అప్పారావు 9491049790 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

సాయం కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి-చోడవరం : ఇటీవల కురిసిన వర్షాలకు చోడవరంలోని రెల్లి వీధికి చెందిన బంగారు దుర్గ, పాండవుల కుటుంబం పూరింటికిసె పూర్తిగా నీట మునిగింది. ఇంట్లో ఉన్న గృహోపకరణాలతో పాటు బట్టలు, తిండి గింజలు పూర్తిగా నీటి మునిగి పాడైపోయాయి. దీంతో ఆ కుటుంబం నిరాశ్రయులు కావడంతో ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల రెవెన్యూ అధికారులు పరిశీలించారు. దీంతోపాటు తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజుకు బాధితులు మొరపెట్టుకున్నారు. ప్రభుత్వ నుండి సాయం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బాధితులకు హామీ ఇచ్చారు. కాని నేటికీ అందలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ సాయం అందించాలని బాధిత కుటుంబం కోరుతోంది.

వర్షపు నీటికి మునిగిన పూరి గుడిసె (ఫైల్‌ఫోటో)

పారిశ్రామిక భద్రతకు ప్రాధాన్యం

- భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు

- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

పారిశ్రామిక భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా పరిగణిస్తూ, ప్రమాదకర పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసేందుకు ఆడిట్ బృందం పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో శుక్రవారం కార్మికులు, పారిశ్రామిక భద్రతపై పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ, కార్మికశాఖ, అగ్నిమాపక, విద్యుత్ శాఖ, డ్రగ్ కంట్రోల్ శాఖలు, పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఆడిట్ బందం పరిశ్రమలలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, కార్మికుల భద్రతా శిక్షణలు, పర్యావరణ రక్షణ చర్యలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలన చేస్తుందని తెలిపారు. భద్రతా ఆడిట్ బృందం లక్ష్యం పరిశ్రమలలోని లోపాలను గుర్తించి, అవసరమైన సవరణ చర్యలను తక్షణం సూచిస్తుందని పేర్కొన్నారు. కమిటీ నివేదిక ద్వారా పారిశ్రామిక ప్రమాదాలను ముందుగానే నివారించడం సాధ్యమవుతుందని చెప్పారు. ఆడిట్ బృందంలో జిల్లా పరిశ్రమల అధికారి, కాలుష్య నియంత్రణ అధికారి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా కార్మిక అధికారి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్, జిల్లా ఫైర్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ కంట్రోల్ అధికారి సభ్యులుగా ఉన్నారని తెలిపారు. నోటీసులు అందుకున్న పరిశ్రమలు సదరు లోపాలను సరిదిద్దుకొని సరియైన భద్రత ప్రమాణాలు పాటించుచున్నది, లేనిది పరిశీలించుటకు కొరకు తిరిగి సదరు పరిశ్రమలను సందర్శించ వలసినదిగా ఆడిట్ బృందాన్ని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ముకుందరావు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ సెంథిల్ కుమార్, ఫ్యాప్ షియా జిల్లా సమన్వయకర్త వై.సాంబశివరావు, జిల్లా కర్మాగారాల ఉప ముఖ్య ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు , జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారి గోవిందరావు, విద్యుత్ శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎపి సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూర విద్యా విధానంలో నేరుగా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి సాధారణ అపరాధ రుసుము రూ.200తో అక్టోబర్ 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్ ద్వారా, ఏఐ కేంద్రాలు, కేంద్రాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలు, కళాశాలల ద్వారా వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. 14 ఏళ్ల నిండిన వారంతా సంబంధిత కేంద్రాల ద్వారా నేరుగా పదవ తరగతిలో చేరి, సెలవు దినాల్లో శిక్షణ పొంది, పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావచ్చని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి, కళాశాలల్లో చేరకుండా ఉండిపోయినా, మధ్యలో మానివేసిన వారు ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరవచ్చున్నారు. కోర్సుల్లో చేరిన వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, సులభతరమైన స్వీయ అభ్యసన సామాగ్రిని అభ్యాసకుల ఇంటికే నేరుగా పంపించడం జరుగుతుందన్నారు. జ్ఞాన ధార యూ ట్యూబ్ ఛానల్, ఓపెన్ స్కూల్ వెబ్సైట్ ద్వారా సంబంధిత సబ్జెక్టుల పాఠ్యాంశాలు, పరీక్షల విధి విధానాలు, నమూనా ప్రశ్న పత్రాలు తదితర పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే సంబంధిత కేంద్రాలను సంప్రదించాలన్నారు. అన్ని రాష్ట్రాల బోర్డుల ధ్రువ పత్రాలతో సమానంగా ఎపి సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) పరీక్షల ఫలితాల ధ్రువ పత్రాలకు సమాన గుర్తింపు ఉందన్నారు. ప్రవేశ రుసుము చెల్లింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు, మాజీ సైనిక ఉద్యోగులకు రాయితీ ఉందన్నారు. పూర్తి సమాచారానికి డిఇఒ, ఎంఇఒ కార్యాలయాల్లో కూడా సంప్రదించవచ్చని ఆయన వివరించారు.

చింతలపాలెం సమస్యలపై వినతి

ప్రజాశక్తి-కశింకోట : అనకాపల్లి టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్రకు కశింకోట మండలం, చింతల పాలెం గ్రామంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, వీధి లైట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జె.నూకి నాయుడు, అనాల తాతీలునాయుడు పాల్గొన్నారు.

బొడ్డేడ ప్రసాద్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-మునగపాక : వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్‌ను శుక్రవారం ఆ పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. ప్రసాద్ నివాసంలో ఆయనకు సాలువలు వేసి గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పాటుగా తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తలకు, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బూడిని కలిసిన బొడ్డేడ ప్రసాద్

దేవరాపల్లి : వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ శుక్రవారం మండలంలోని తారువా గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యుడు బూడి ముత్యాలనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు శాలువాలతో సత్కరించుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ మహిళా విభాగం ఉత్తరాంధ్ర జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ, దేవరాపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు బూరె బాబురావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని రావాడ గ్రామ పంచాయతీ పరిధి మోటూరువానిపాలెం గ్రామంలో దాలిబోయిన నాయుడు ఇంటి నుంచి రైతు భరోసా కేంద్రం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు కోన రామారావు, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, వార్డు మెంబర్ మొల్లి వెంకటరావు, కావలి వాసు, కెవి.అప్పలరాజు పాల్గొన్నారు.

ఎన్‌సిడిసి నిధులు రూ.120 కోట్లు విడుదల చేయాలి

జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్ గంటా శ్రీరామ్

ప్రజాశక్తి-అనకాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌సిడిసి మూడవ దఫా నిధులు రూ.120 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గొర్రెలు మేకల పెంపకందార్ల సహకార యూనియన్ చైర్మన్ గంట శ్రీరామ్ డిమాండ్ చేశారు. గొర్రెలు మేకల పెంపకందారుల సహకార యూనియన్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ సబ్సిడీతో ఎపి గొర్రెల మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ రుణంతో జాయింట్ రూ.2,20 లక్షలతో రుణాలు ఇవ్వాలని కోరారు. ఎన్సిడిసి రెండో విడత విడుదల చేసిన రూ.88 కోట్లును వెంటనే ఖర్చు చేయాలన్నారు. గొర్రెల బీమా పథకం ఉచితంగా అమలు చేయాలని, మృతి చెందిన ప్రతి జీవానికి రూ.10వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ నిధులు ద్వారా 90 శాతం సబ్సిడీతో షెడ్లలు నిర్మించాలన్నారు. వలస వెలుతూ రాత్రి పొలాల్లోనే మందలను నిలువుకొనే పెంపకం దారులకు వలలు ఇవ్వాలన్నారు. వ్యాధుల నివారణకు వెంటనే అన్ని రకాల నాణ్యమైన టీకాలు, సంవత్సరానికి 4సార్లు డీ వార్మింగ్ మందులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మందుల్లో కల్తీలను నివారించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ సబ్బి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, జిల్లా డైరెక్టర్ పినబోయిన అప్పారావు యాదవ్, గోకాడ దేముడు నాయుడు, ఉరిగిటి శివ సూర్య నారాయణ, పిల్లా సత్యారావు, పట్నాల అప్పలరాజు, పల్లా శ్రీరాములు, చొప్పా వెంకట అప్పారావు, యలమంచిలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ చైర్మన్ గంటా శ్రీరామ్

కృత్రిమ మేధపై శిక్షణ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, డాటాప్రో ఆధ్వర్యంలో సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్" కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఫైనల్ ఇయర్‌లో 150 మంది విద్యార్థులకు 350 గంటలపాటు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శిక్షణలో ఆధునిక సాంకేతికతలు, మెషిన్ లెర్నింగ్ పద్ధతులు, డేటా అనలిటిక్స్, ప్రాక్టికల్ అప్లికేషన్లలో అవగాహన పొందారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ విద్యార్థులు ఎప్పుడూ కొత్త సాంకేతికతలను నేర్చుకోవడంలో ముందంజలో ఉంటారని తెలిపారు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, డాటాప్రో ప్రతినిధి కిషోర్ వర్మ వివిధ విభాగాధిపతులు, డాటాప్రో ట్రైనర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను వేధించడం తగదు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో రోడ్లకు ఇరువైపులా చిరు వ్యాపారాలు చేసుకునే నిరుపేదలను ఇబ్బందులకు గురి చేయడం తగదని బిఎస్‌పి అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్టీ నేతలు శుక్రవారం జీవీఎంసీ కార్యాలయ రెవెన్యూ అధికారి రమణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా ఉన్న రాజకీయ నేతల కటౌట్లను తొలగించలేదన్నారు. సెల్లార్లు సైతం వదిలిపెట్టకుండా వ్యాపారాలు సాగిస్తున్న పెద్దవారిని వదిలిపెట్టి రోడ్డు పక్కన పుట్‌పాత్‌ల మీద చిరు వ్యాపారాలను తొలగించడం దారుణమన్నారు. బిఎస్‌పి నేతలు వనమాల నాగభూషణం, కొల్లి చినఅప్పారావు, కొల్లి సత్యారావు పాల్గొన్నారు.

అనకాపల్లి జోన్‌లో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలో అభివృద్ధి అనేదిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటినా నాయకుల ప్రకటనలు చేయడం తప్పితే పనులు కనబడటం లేదన్నారు. పట్టణ ప్రజలకు మంచినీరు లేదన్నారు. రోజుకు గంట మాత్రమే ఇస్తున్న అదికూడా బురద నీరు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు పోతాదో తెలియని పరిస్థితి ఉందన్నారు. వన్ వన్వవే ట్రాఫిక్ నుండి సుంకర మెట్ట జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరారు.

వైద్య కళాశాలల పిపిపి విధానం రద్దు చేయాలి

ప్రజాశక్తి-చోడవరం : రాష్ట్రంలోని నూతన వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో లీజుకు ఇచ్చే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేసి, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేయాలని కోరతూ జన సాహితీ, నవయువ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో సదస్సు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఓపిడిఆర్ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కశిరెడ్డి గౌరీ శంకర్ మాట్లాడుతూ 10 వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. ఎన్ భాస్కర్, రవి, ఓబిసిఎస్ కుమారి, ప్రసాద్‌రాజు, రమేష్ పాల్గొన్నారు.

జగన్‌కు బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-మునగపాక : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన బాలకృష్ణ సభా సంప్రదాయాలను మంటగలిపి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డిని సైకో అని సభలో సంబోధించడం ఎపి చరిత్రలో చీకటిగా అధ్యాయనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, భీశెట్టి గంగ అప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, మద్దాల వీరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : దేవాలాయం లాంటి అసెంబ్లీలో ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి సైకో గాడు అంటూ చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండింస్తున్నామని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టరు చోడిపిల్లి శ్రీనివాసరావు, పాయకరావుపేట పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేవరపు రాజేష్ ఖన్నా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బాలకృష్ణ తక్షణమే వైఎస్ జగన్‌కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తుప్పల తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందించిన అధికారులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన శుక్రవారం ప్రజాశక్తి పత్రికలో ప్రచురించిన వార్తపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సబ్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన తుప్పలు, డొంకలు, విద్యుత్ పోల్‌లకు అల్లుకున్న తీగలను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఏఈ శంకరరావు మాట్లాడుతూ ప్రజ భద్రత దష్ట్యా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభం వద్ద తొలగించిన తుప్పలు

బిఎన్ రోడ్డు పునర్నిర్మించాలి

గోవాడ సుగర్ ఫ్యాక్టరీని డిస్టిలరీ ప్లాంట్‌గా మార్చాలి - అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-చోడవరం : భీమునిపట్నం-నర్సీపట్నం రోడ్డును పునర్నిర్మాణం చేపట్టాలని, చోడవరం సుగర్ ఫ్యాక్టరీని డిస్టిలరీ ప్లాంట్‌గా మార్చి ప్రభుత్వం ఆదుకోవాలని చోడవరం శాసనసభ్యులు కెఎస్‌ఎన్‌ఎస్.రాజు శుక్రవారం అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. సబ్బవరం నుండి నర్సీపట్నం వరకు రోడ్డు పూర్తిగా ఛిద్రమైందని, వడ్డాది, విజయరామరాజుపేట వద్ద బ్రిడ్జిలు కూలిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రెండు సమస్యలు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నాయని, తక్షణమే ముఖ్యమంత్రి చొరవ తీసుకుని రోడ్డు మరమ్మతులు చేయించి బ్రిడ్జిలు నిర్మించాలని, చోడవరం షుగర్ ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

విద్యుత్ కోత.. సర్పంచ్‌కి తప్పని నీళ్ల మోత

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని తురకలపూడి గ్రామంలో కొద్దికాలంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎస్‌సి కాలనీలో ఆ గ్రామ సర్పంచ్‌తో సహా ప్రజలందరూ బోర్ల నుండి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి మంచినీటి ట్యాంకులు పనిచేయలేదు. దీంతో గ్రామస్తులు బోరుబావుల నుండి మంచినీటిని తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రంశెట్టి గోవింద మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం బోర్ల నుండి తాగునీటిని తీసుకొని ఉపయోగించవలసి వస్తుందని వాపోయారు. గత వారం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. చిన్న చిన్న విద్యుత్తు మరమ్మతులను సైతం విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారుల విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేసి మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.

నీటిని తీసుకెళ్తున్న సర్పంచ్ ఎర్రంశెట్టి గోవింద

భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-అనకాపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న రెండు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సహాయం కొరకు కంట్రోల్ రూమ్ నెంబర్లు 08924222888, 08924225999, 08924226599కు ఫోన్ చేయాలని సూచించారు.

అక్రమ చీటీదారుల వలలో పడొద్దు

ప్రజాశక్తి-కె.కోటపాడు : గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడిచే అక్రమ చీటీలదారుల వలలో ఎవరు పడకూడదని అనకాపల్లి డిఎస్‌పి ఎం.శ్రావణి అన్నారు. మండలంలోని చౌడువాడలో గత ఏడాది భారీ చీటీల మోసం కేసులో పలువురు బాధితులు నుండి శుక్రవారం డిఎస్‌పి వాంగ్మూలాలు నమోదు చేశారు. గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి పద్మ సాయి దుర్గాదేవి చిట్టీస్ పేరుతో కోట్లాది రూపాయలు స్వాహా చేసి గ్రామం నుండి పరారైంది. నాడు బాధితులు కె.కోటపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తరువాత చిట్టీలు మోసానికి సంబంధించి పెద్దిరెడ్డి పద్మ పోలీసులకు లొంగిపోయి తనకు రావలసిన సొమ్ము రాకపోవడంతో పరారయ్యానని తెలిపారు. ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి సాక్షుల వాంగ్మూలం ఆధారాలు సేకరించి కోర్టుకు సమర్పించినట్లు డిఎస్‌పి తెలిపారు.

మెథనాల్, ఇథనాల్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-పరవాడ : అనకాపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మెథనాల్, ఇథనాల్ వినియోగంపై పరవాడ ఫార్మసిటీలోని ఎంఎఎస్ఆర్‌ఎల్‌లో శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఫార్మా పరిశ్రమల సిబ్బందికి మెథనాల్, ఇథనాల్ వినియోగం, నిర్వహణ, రవాణా పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డిప్యూటీ కమిషనర్ డి.శ్రీరామచంద్రమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.వి.మహేష్‌కుమార్, సూపరింటెండెంట్ వి.సుధీర్ ఆదేశాల మేరకు ఈ సదస్సు జరిగింది. టాస్క్‌ఫోర్స్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.ఈశ్వరరావు, ఎన్ఫోర్స్‌మెంట్ వింగ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.సురేష్, ఇన్స్పెక్టర్ డి.అనిల్‌కుమార్, ఎస్ఐ వి.వి.రమణ పాల్గొన్నారు.

'లోక కల్యాణ్ మేళా'ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-యలమంచిలి : మున్సిపాలిటీలో నమోదు చేసుకున్న స్ట్రీట్ వెండర్స్ అంతా 'లోక కళ్యాణ్ మేళా' పథకం కింద బ్యాంకుల ద్వారా రుణాలు పొంది తమ వ్యాపారాలను వృద్ధి చెందించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ల రమకుమారి అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తోపుడు బళ్ల వ్యాపారాలు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా ఉండటానికి ప్రభుత్వాలు లోక కళ్యాణ్ పథకం అమలు చేస్తోందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు మాట్లాడుతూ స్ట్రీట్ వెండర్స్‌కు అందించే రుణాలను డిజిటల్ రూపంలో చెల్లించే లబ్ధిదారులకు నెలకు రూ.100, ఏడాదికి రూ.1200 వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా డిపిఎంయు ఐబి వరలక్ష్మి, సిఎంఎం పద్మావతి, బ్యాంకు ఆఫ్ బరోడా, ఏపిజివిబి, ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకుల స్థానిక మేనేజర్లు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జివిఎంసి జోనల్ కమిషనర్ చక్రవర్తి అన్నారు. చినరాజుపేట తోటపాలెంలో టిడిపి 84వ వార్డు ఇన్చార్జి మాదంశెట్టి నీలబాబు, జోనల్ కమిషనర్ చక్రవర్తి ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఉదయాన్నే శానిటేషన్ వాహనాలు వచ్చినప్పుడు ఇంటిలో ఉన్న చెత్త సిబ్బందికి అందజేయాలని సూచించారు. శానిటేషన్ సిబ్బందికి మూడు ప్లాస్టిక్ బకెట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి ప్రసాద్, బత్తుల శ్రీనివాసరావు, కాండ్రేగుల జగదీష్ వార్డు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

భూములను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని...

ఉరితాళ్లతో రైతుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-మాడుగుల: మండలంలోని వమ్మలి, జగన్నాధపురం, ఎం.కృష్ణాపురం, రావికమతం మండలం కొమిరి గ్రామాల్లో 6వ విడత భూ పంపిణీలో భాగంగా ఉరలోవ కొండ వద్ద 450 మందికి పట్టాలు ఇచ్చిన భూములకు సర్వే నెంబర్లు సరి చేసి వెంటనే వెబ్ లెండ్‌లో నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం వమ్మలి అంబేద్కర్ విగ్రహం వద్ద బాధిత రైతులు ఉరి తాళ్ళు వేసుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేసారు. అనంతరం వీరికి మద్దతుగా వ్యసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కార్లే భవాని, గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్డ్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి తదితరులు మట్లాడారు. 2016 - 2017లో 6 వ విడత భూ పంపిణీలో ఉరవ కొండ చుట్టు వందలాది మంది గిరిజనులకు, ధళితులకు నాటి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు. పట్టాలు ఇచ్చినా సర్వే నెంబర్ల గల భూములు వెబ్ ల్యాండ్‌లో నమోదు అవ్వలేదన్నారు. పట్టాలు ఇచ్చిన సర్వే నెంబర్లుకు రైతులు సాగులో ఉన్న సర్వే నెంబర్ల భూములకు సంభంధం లేదని తెలిపారు. దీంతో పట్టాదార్లు తీవ్ర ఆందోళన చేందుతున్నారని తెలిపారు.రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు రైతులకు అమలు కాలేదన్నారు. 2016 వ సంవత్సరం నుండి అనేక పర్యాయాలు తహశీల్దార్ కు, జిల్లా కలెక్టర్‌కు, గ్రామాల్లో జరిగిన రైవెన్యూ సదస్సుల్లో అనేక సార్లు ధరఖాస్తులు పెట్టుకున్నారని తెలిపారు. అయిప్పటికీ అతీగతి లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని, జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఇప్పటికైనా సర్వే నెంబర్లు సరి చేసి వెబ్ లెండ్‌లో వెంటనే నమోదు చేయాలని డిమాండ్ చేసారు.గత నాలబై సంవత్సరాలుగా సాగులో ఉన్నారని తెలిపారు, ఈ భూముల్లో జీడీ మామిడి ఇతర పంటలు పండించుకుంటూ జీవనోపాధి పోందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలక.అచ్చియ్యమ్మ, తట్ట. వెంకటలక్ష్మి, తాటికోండ చిననాగరాజు, రాచర్ల. సూరిబాబు, పైలా. అప్పలనర్సమ్మ, జోన్నపల్లి. కోండమ్మ రైతులు పాల్గోన్నారు.

మాడుగుల మండలం వమ్మలిలో ఉరితాళ్లను వేసుకుని నిరసన చేపడుతున్న రైతులు

రావికమతం:ఉరలోవ డి పట్టా భూములను వెబ్ ల్యాండ్ రికార్డులో నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. గోవిందరావు డిమాండ్ చేశారు. కొమిర సచివాలయం వద్ద శుక్రవారం ఆదివాసి గిరిజనులు,దళితులు పట్టాలు చూపిస్తూ ధర్నా చేపట్టారు. ఈ గోవిందరావు మాట్లాడుతూ మాడుగుల, చోడవరం నియోజకవర్గ పరిధిలో గల ఉర్లోవ రెవెన్యూ పరిధిలో 3109.58 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. గిరిజన, దళిత రైతులకు 450 ఎకరాలు భూమికి ప్రభుత్వం డి పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ భూమిలో జీడి మామిడి తోటలు వేసుకుని ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. వీరందరికీ వెబ్లాండ్ రికార్డులో నమోదు చేయకపోవడంతో బ్యాంకు రుణాలు, అన్నదాత సుఖీభవ, ఎరువులు, విత్తనాలు, వంటి వాటికి నోచుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేత రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లు దేవుళ్ళు, అప్పలనాయుడు, గిరిజన మహిళా సంఘం నాయకులు సత్యవతి పాల్గొన్నారు.

రావికమతం మండలం కొమిరలో ధర్నా చేస్తున్న రైతులు

తిరు వీధి సేవ చేపడుతున్న భక్తులు

ఘనంగా వెంకన్న తిరువీధి సేవ

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు ఇత్తడి సప్పరం వాహనంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, కృష్ణమాచార్యులు శేషాచార్యులు, గోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను ఇత్తడి సప్పరం వాహనంలో అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. మహిళల కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ జగన్నాథరావు

గాదిరాయిలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలోని గాదిరాయి గ్రామంలో గురువారం శకంర్ పౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామసర్పంచి పెంటకోట జగన్నాధరావు, వైస్ సర్పంచి గత్రేడ్డి బాజ్జీ, పెద్దేరు జలాశయం ఛైర్మన్ అద్దేపల్లి జగ్గారావు సహకారంతో ఉచిత మోగా వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 50 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మందిని కంటి ఆపరేషన్లకు ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు. ఈ కార్యక్రంమలో శంకర్ పౌండేషన్ ఆప్తాలమిక్ అధికారి అరుణ, క్యాంపు మేనేజర్ అరుణ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దేరు నుంచి 400 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి-మాడుగుల:బంగాళాఖాతంలో అల్ప పీడనంతో శుక్రవారం మధ్యాహ్నం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీ రాయిపాలెం వద్ద ఉన్న పెద్దేరు జలాశయం ద్వారా శుక్రవారం సాయంత్రం 400 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేసినట్టు పెద్దేరు ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. జలాశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా శుక్రవారం సాయంత్రంకి 136.40కి చేరుకోవడంతో పాటు జలాశయంలోకి 370 క్యూసెక్కుల నీరు చేరింది. దీంతో స్పిల్ వే, ఆర్ఎంసి, రాచకట్టు ద్వారా నీటిని విడుదల చేసినట్టు తెలిపారు.

29న పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

-సొసైటీ ఛైర్మన్ సాంబమూర్తి

ప్రజాశక్తి-గొలుగొండ: మండల కేంద్రంలో ఈ నెల 29న చోద్యం పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు సొసైటీ ఛైర్మన్ చిటికెల సాంబమూర్తి తెలిపారు. రైతులకు అన్ని విధాలా వ్యవసాయ రుణాలు మంజూరుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో సొసైటీలో రైతులకు అందుతున్న వివిధ పంటల రుణాలపై అవగాహన కల్పిస్తామన్నారు. సొసైటీలో సభ్యులు ఉన్న రుణాల గురించి కూడా రైతులతో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి రైతులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

పిఎసిఎస్ అధ్యక్షులు బుజ్జి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు, టిడిపి నేత కొప్పిశెట్టి బుజ్జి జన్మదిన వేడుకలను ఉపమాక బుజ్జి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి పిఎసిఎస్ కార్యాలయంలో శుక్రవారం బుజ్జి జన్మదిన వేడుకలను నిర్వహించారు. నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరం, కోటవురట్ల మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, అధికారులు తరలివచ్చి బుజ్జికు పుష్పగుచ్చం అందజేసి, పూలదండ, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పలువురు నాయకులు ,శ్రేయోభిలాషులు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. బుజ్జి యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

కేక్ కట్ చేస్తున బుజ్జి, నాయకులు

హెచ్ఐవిపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్టు మేనేజర్

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని చుక్కపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రామచంద్రరావు సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా ఎస్వీడీఎస్ తుంపాల ఏపీ సేక్స్ ప్రాజెక్టు మేనేజర్ కే.మహాలక్ష్మి నాయుడు హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని హరించి వేస్తుందని, తద్వారా వ్యక్తి ఆరోగ్యాన్ని క్షీణించి వేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా హెచ్ఐవి పై అవగాహన పెంచుకొని ఈ వ్యాధి భారన పడకుండా ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. రక్త పరీక్షలో హెచ్ఐవి పాజిటివ్ అయితే ఏఆర్‌టి సెంటర్‌లో మందులను పొందవచ్చునని తెలిపారు. రోగులకు కౌన్సిలర్ తగినన్ని ఆరోగ్య సలహాలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఓఆర్‌డబ్ల్యు ఎం కుమారి పాల్గొన్నారు.

చోద్యంలో భారీ అన్న సమారాధన

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో చోద్యం గ్రామంలో దుర్గమ్మ ఆలయం వద్ద దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోద్యం, లింగంపేట, గాదంపాలెం పంచాయతీ నుండి సుమారు 3 వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొందల రాజు, వైస్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుర్ల బాబ్జి, పలువురు పాల్గొన్నారు.

వడ్డిస్తున్న నిర్వాహకులు

లింగంపేటలో సీమంతాలు నిర్వహిస్తున్న నేతలు, వైద్యులు

గర్భిణులకు సీమంతాలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని జోగుంపేట, లింగంపేట గ్రామాల్లో వైద్య, ఐసిడిఎస్ ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో స్వస్థ నారీ శసక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేశారు. వైద్య సలహాలు అందించారు. మహిళలు, గర్భిణీలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులు శ్యామ్ కుమార్, గాయత్రి, హేమలతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్ కుమార్, లింగం దొరపాలెం మాజీ సర్పంచ్ గడ్డం సత్యనారాయణ, ఐసిడిఎస్ పిఓ శ్రీ గౌరీ పలువురు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

మిట్టల్ ప్లాంట్‌పై ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -నక్కపల్లి: అర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో బుచ్చిరాజుపేట, చందనాడ, డి.ఎల్.పురం, రాజయ్యపేట, వేంపాడు గ్రామాల్లో అర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ కు కేటాయించిన 2200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిపాదించబడిన 8.2 ఎం.టి.పి.ఏ (సాలిన మిలియన్ టన్నులు) సామర్థ్యం కలిగిన గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ (ఐఎస్‌పి), ప్రాజెక్టు రూ. 67,345 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ శనివారం మండలంలో చందనాడ గ్రామం (పాటిమీద) దగ్గర పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం డిఎస్పి పి.శ్రీనివాసరావు, సీఐ కుమారస్వామితో కలిసి సదస్సు జరిగే ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 400 మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


వినతిపత్రం ఇస్తున్న అప్పలరాజు, మహిళలు

వివాహితులకు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా చేపట్టిన భూసేకరణలో నివాస గృహాలు కోల్పోయిన కుటుంబాల్లో వివాహమైన ఆడపిల్లలకు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వరకుసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆర్ అండ్ ఆర్ అధికారి వివి రమణకు వివాహమైన ఆడపిల్లలతో కలిసి వినతిపత్రం అందజేశారు. భూ సేకరణ చేపట్టిన సందర్భంలో ఆనాటి అధికారులు గ్రామసభలు నిర్వహించి ఆర్ఆర్ ప్యాకేజీ వివాహమైన ఆడపిల్లలు కూడా వర్తింప చేస్తామని హామీ ఇచ్చారని, కానీ నేడు ప్యాకేజీ జాబితాలో వివాహమైన ఆడపిల్లల పేర్లు నమోదు చేయలేదన్నారు. వివాహమైన ఆడపిల్లలకు కూడా ప్యాకేజీ చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వివి రమణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్యాసిపాత్రునికి కెకె.రాజు పరామర్శ

ప్రజాశక్తి- ఎంవిపికాలనీ: వైసిపి రాష్ట్ర కార్యదర్శి, విశాఖ ఉత్తర, తూర్పు నియోజకవర్గాల పరిశీలకులు చింతకాయల సన్యాసిపాత్రుడు అనారోగ్య కారణంతో మెడికోవర్ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారు. శుక్రవారం ఆయనను వైసిపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, జోనల్ అధ్యక్షులు అంబటి శైలేష్, ముత్తి సునీల్‌కుమార్, జిల్లా వైఎస్ఆర్‌టియుసి ఉపాధ్యక్షుడు గాలి ప్రసాద్ తదితరులు పరామర్శించారు.

బల్క్ డ్రగ్ ఏర్పాటుపై.. కళ్లు మూసుకుని వినూత్న నిరసన

ప్రజాశక్తి -నక్కపల్లి: తమ ఉపాధిని, ఉనికిని దెబ్బతీసే బల్క్ డ్రగ్ పార్క్ నిలుపుదల చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మత్స్యకారులు స్పష్టం చేశారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు శుక్రవారం నాటికి 13వ రోజుకు చేరింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, వైసీపీ నేత వీసం రామకృష్ణ, సిపిఐ నాయకులు మత్స్యకారుల ఆందోళనకు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. కళ్ళను చేతితో మూసుకుని బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మత్స్యకారులను సముద్రానికి దూరం చేయొద్దన్నారు. చేపల వేట తప్ప మరే వృత్తి మత్స్యకారులకు తెలియదని, వేట చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుం టున్నారన్నారు. ఇప్పటికే తీర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో సముద్రంలో మత్స్య సంపద అంతరించి పోవడంతో మత్స్యకారులు ఉపాధి లేక అల్లాడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే మత్స్యకారుల మనుగడ ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి నెలకొంటుందన్నారు. మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి వెంటనే బల్క్ డ్రగ్ ను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీటీసీ సభ్యులు పిక్కి సత్తియ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.జనార్ధన్, తుని ఏరియా నాయకులు వాడబోయిన శివ, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు, మత్స్యకార నాయకులు ఎరిపిల్లి నాగేష్, పిక్కి తాతీలు, సి.హెచ్.కాశీ, బాపూజీ, సోమేశ్వరరావు, పైడితల్లి, పి.నల్ల, రాంచరణ్, సోమేష్, భయ్యన్న పాల్గొన్నారు.

కళ్ళు మూసుకుని నిరసన తెలుపుతున్న నాయకులు,మత్స్యకారులు

కృత్రిమ మేధపై ముగిసిన ఎఫ్‌డిపి

ప్రజాశక్తి-మధురవాడ : వ్యవసాయరంగంలో కృత్రిమమేధ ప్రయోజనాలపై వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) శుక్రవారం ముగిసింది. గీతం వేదికగా ఐఐటి గువాహటి ఎలక్ట్రానిక్స్ అండ్ ఐసిటి అకాడమీ, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన కార్యరకమంలో ఛండీగఢ్‌లోని సెంట్రల్ సైంటిఫిక్ ఇనుస్ట్రుమెంట్స్ ఆర్గనైజేషన్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రితేష్‌కుమార్ మాట్లాడుతూ కృత్రిమమేధ, మిషన్ లెర్నింగ్ ఆధారంగా వ్యవసాయం, పాడి పరిశ్రమ రంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. పశు గణనతో పాటు నిరంతరం వాటి ఆరోగ్య పర్యవేక్షణకు ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) పరిజ్ఞానం ఉపయోగపడుతుందన్నారు. న్యూఢిల్లీలోని ఐసిఎఆర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి.భరద్వాజ్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను తట్టుకుని నిలిచి అధిక దిగుబడి సాధించే పంటలను కృత్రిమమేధతో అభివృద్ధి చేసి,భవిష్యత్ అవసరాలకు సరిపడా ఆహార ఉత్పత్తులను పండించవచ్చన్నారు. అనకాపల్లి ఆర్ఎఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రవిబాబు మాట్లాడుతూ కృత్రిమమేధ, ఐఒటి ఆధారంగా వివిధ సాగు పద్ధతులను మానవ రహిత ట్రాక్టర్లు, డ్రోన్ల వినియోగంతో తగిన మోతాదులో ఏకరీతిన పంటలకు ఎరువులను, క్రిమిసంహారకాలను అందించవచ్చన్నారు. సదస్సులో పాల్గొన్ని అధ్యాపకులకు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ సర్టిఫికేట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.భరణి చంద్రకుమార్, ఐఐటి గౌహతి ఎలక్ట్రానిక్స్, ఐసిటి అకాడమి కోఆర్డినేటర్ డాక్టర్ గుప్తా, ఎఫ్‌డిపి కన్వీనర్లు ప్రొఫెసర్ బి.రాజేష్‌కుమార్, డాక్టర్ వి.జ్యోతి, డాక్టర్ ఐ.శ్రీనివాసరావు, అధ్యాపకులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను అందజేస్తున్న నిర్వాహకులు

బిల్లులు, వేతన బకాయిలు చెల్లించాలని ధర్నా

నిరసన తెలుపుతున్న మిడ్డేమీల్స్ కార్మికులు

ప్రజాశక్తి-చోడవరం

మధ్యాహ్న భోజన కార్మికులకు, స్కూల్ శానిటేషన్ కార్మికులకు బకాయి పడిన బిల్లులు, వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన శుక్రవారం స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ 3 నెలల నుండి బిల్లులు వేతనాలు విడుదల చేయలేదని తెలిపారు. జూనియర్ కళాశాల పిల్లలకు వండి పెడుతున్న కార్మికులకు ఈ ఏడాది జనవరి నుండి 9 నెలల బిల్లులు విడుదల చేయలేదని, ఇలా అయితే ఈ పథకాన్ని ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించకపోగా, ఇచ్చే అరకొర వేతనాలు, బిల్లులు కూడా రెండు నెలలు మూడు నెలల పాటు ఇవ్వకపోవడం దారుణమన్నారు. దీంతో ఎండిఎం కార్మికులు అప్పుల ఊబిలో ఊరుకుపోతున్నారని, షావుకారులకు అప్పులు ఎక్కువ కావడంతో బాకీలు తీర్చమని వచ్చేది దసరా పండగ అని ఒత్తిడి తెస్తున్నారని, దీంతో కార్మికులు మానసిక ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, ప్రమాదాల్లో గాయపడుతున్న కార్మికులకు చికిత్స అందించాలని కోరారు. కార్యక్రమంలో బి.రాము, కే.లక్ష్మి, ఎర్రయ్యమ్మ, లక్ష్మి, అప్పలనరస, సత్యవతి, రామలక్ష్మి, శానిటేషన్ కార్మికులు మణి, రత్నం, లోవ, అచ్చియ్యమ్మ, అప్పలనరస, కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో నూరుశాతం ప్రసవాలు జరగాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : నూరు శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్‌సిహెచ్ పోర్టలులో గర్భిణీలు, పిల్లలు వివరాలు నమోదు, హైరిస్కు కేసులు, అబార్షన్లు, అబా యాప్ మ్యాపింగు, మాతాశిశు మరణాలు, టీకాలు, మలేరియా, డెంగ్యూ జ్వరాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనుమతి లేకుండా విధులకు గైరుహాజరైన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రజలకుండా చర్యలుతీసుకోవాలని, పంపిణీ చేసిన దోమతెరలు సక్రమంగా వినియోగించాలని కోరారు. సమీక్షా సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.హైమావతి, జిల్లా ఇమ్యునైజేషను అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వీరజ్యోతి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు
షష్టిపూర్తి శుభాకాంక్షలు

అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని

ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	9490099125	పూర్ణమార్కెట్	9490099676
మధురవాడ	8008596645	జగదాంబ	9490099434
గాజువాక	9849392359	జివియంసి	9490099483
అనకాపల్లి	8008736188	ద్వారకానగర్	9490099672
చోడవరం	9490099141	కంచరపాలెం	9490099135
నర్సీపట్నం	9440280411	మాదవధార	9490099675
పాడేరు	9490099142		
రంపచోడవరం	9440165617		